## నీలగిరి నిత్యపద్యం

సమస్య :- కొంగకైదుకాళ్ళు కోడికివలె

ఆటవెలది

తప్పతాగినొకడు తడబడి నడుచుచూ
మతి భ్రమించి పిచ్చి మత్తులోన
వాగెనిట్లు తోటివారందరినెదుట
(కొంగకైదుకాళ్ళు కోడికివలె)

మీ

విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 337 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 28-03 -2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00




# అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం





## పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు

- రూ.351 కోట్లతో ఆలయ తొలిదశ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన
- హాజరైన మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల, సురేఖ, శ్రీహరి
- భద్రగిరికి పోటెత్తిన భక్తులు.. కిక్కిరిసిన మిథిలా స్టేడియం
- నేడు శ్రీరామ పట్టాభిషేకం.. హాజరుకానున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి / భద్రాచలం మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, గీత దంపతులు తానీషా కాలం నాటి ఆనవాయితీని కొనసాగిస్తూ పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను కళ్యాణ క్రతువు నిమిత్తం సమర్పించారు. దీనికి ముందు సీఎం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం రూ.586 కోట్లతో చేపట్టే ఆలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా

-మిగతా 2 లో

-మిగతా







# సిద్దిపేటపై కాంగ్రెస్ గురి


## పార్టీ అభ్యర్థి గెలిస్తే మంత్రి పదవి ఇస్తానన్న ముఖ్యమంత్రి

- 35 ఏండ్లుగా గెలుస్తున్న కేసీఆర్ కుటుంబ సభ్యులు
- హరీశ్‌రావుకు చెక్ పెట్టేలా వ్యూహాలు
- ఈ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని కవిత ప్రకటన

**మెదక్ మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సిద్ధిపేటలో పాగా వేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తోంది. మూడు దశాబ్దాలకు పైగా కేసీఆర్, హరీశ్‌రావు గెలుస్తూ తమ కంచుకోటగా కాపాడుకుంటున్న సిద్ధిపేటను హస్తగతం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాలు పన్నుతున్నారు. అందులో భాగంగానే సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన సందర్భంగా సిద్ధిపేట ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని ప్రకటించారు. దాంతో సిద్ధిపేటలో రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి.

-మిగతా 2 లో





# ఇండియా స్ఫూర్తితో కృషి చేయాలి

- ప్రధాని మోడీ
- ఇంధన సంక్షోభ నేపథ్యంలో రాష్ట్రాల సన్నద్ధతపై సమీక్ష
- పలు రాష్ట్రాల సీఎంలతో వీడియో కాన్ఫరెన్స్


**న్యూఢిల్లీ**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాని మోడీ పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఎన్నికలు జరుగుతున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు మినహా మిగిలిన రాష్ట్రాల సీఎంలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. యుద్ధంతో ఇంధన సంక్షోభం కొనసాగుతున్న తరుణంలో రాష్ట్రాల సన్నద్ధతపై, వారి ప్రణాళికల పై సమీక్ష జరిపారు. టీమ్ ఇండియా స్ఫూర్తితో ఈ కృషిలో సమన్వయం సాధించడమే ఈ వీడియో సమావేశం లక్ష్యమని అధికార వర్గాలు పేర్కొన్నాయి. సుమారు రెండున్నర గంటల పాటు చర్చలు కొనసాగాయి. పశ్చిమాసియా యుద్ధం వేళ ఇంధన సంక్షోభం, తదితర అంశాలపై చర్చించారు.పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలపై మాట్లాడారు. దీనిలో భాగంగా పీఎం మోడీ మాట్లాడుతూ... కలిసికట్టుగా పని చేస్తేనే పరిస్థితులను అధిగమించొచ్చన్నారు.

-మిగతా 2 లో

# నేటి నుంచి ఐపీఎల్

## హైదరాబాద్, బెంగళూరు మధ్య తొలి పోరు



**బెంగళూరు మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్రికెట్ పండుగ రానే వచ్చింది. మండు వేసవిలో ఇంటిల్లిపాదిని అలరించేందుకు అన్ని హంగులతో ఐపీఎల్ ముస్తాబైంది. సొంతగడ్డపై ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ విజయాన్ని ఆస్వాదిస్తూనే ఐపీఎల్ మజాను పొందేందుకు ఫ్యాన్స్ ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. 18 సీజన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని 19వ సీజన్‌లోకి అడుగుపెడుతున్న ఐపీఎల్..ఈసారి మరింత జోష్‌ను అందించడం ఖాయంగా

-మిగతా 2 లో

# హెచ్-1బీ వీసాదారుల వేతనాల పెంపు!


విదేశీయుల నియామకాలను తగ్గించేందుకే..

2 లో




# నేపాల్ ప్రధానిగా బాలేంద్ర షా ప్రమాణం

- అతి పిన్న వయస్కుడిగా రికార్డ్



**కాఠ్‌మాండూ**

'బాలెన్'గా ప్రసిద్ధుడైన బాలేంద్ర షా నేపాల్ ప్రధానిగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. తన ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి రామచంద్ర పౌడెల్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.నేపాల్ ఉప రాష్ట్రపతి, సీజేఎన్, మాజీ ప్రధానులు, తదితర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

-మిగతా 2 లో

# పకడ్బందీగా పెట్రో ఉత్పత్తుల సరఫరా



- రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీల ఏర్పాటు
- పీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. దేశంలో ఇందన సంక్షోభంపై అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి

-మిగతా 2 లో



# పెరుగుతున్న ఉద్రిక్తతలు

- చర్చలంటూనే అమెరికా, ఇజ్రాయిల్ దాడులు
- రెండు దేశాలకూ ఇరాన్ గట్టి సమాధానం
- గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై స్ట్రైక్స్
- హార్ముజ్‌లో పాకిస్తాన్ జెండాతో అమెరికాకు చమురు ట్యాంకర్
- క్షిపణులతో దాడి చేసిన ఐఆర్‌జీసీ
- మరో పదిరోజులు యుద్ధానికి విరామం : ట్రంప్ ప్రకటన
- ఇజ్రాయిల్ సైన్యం కుప్పకూలే ప్రమాదం : ఐడీఎఫ్ చీఫ్ హెచ్చరిక

**వాషింగ్టన్,టెహ్రాన్**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు, హెచ్చరికలను ఇరాన్ ఏ మాత్రం లెక్క చేయట్లేదు. ప్రతిదాడులతో గట్టి సమాధానం చెప్తోంది. టెహ్రాన్‌లో బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధాల తయారీ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్టు ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. పశ్చిమ ఇరాన్‌లో క్షిపణి ప్రయోగ, నిల్వ కేంద్రాలపై కూడా దాడులు చేశామని ప్రకటించింది. ఇక ఇరాన్.. యూఎస్ మిత్ర దేశాలపై విరుచుకుపడుతోంది.శుక్రవారం కూడా ఈ దాడులను కొనసాగించింది. బహ్రెయిన్, ఖతార్, యూఏఈ వంటి గల్ఫ్ దేశాలపై క్షిపణుల్ని ప్రయోగించింది. మరోవైపు పర్షియన్ గల్ఫ్‌లో మరోసారి ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి.

**అవి అమెరికాకు ఇచ్చిన కానుకలు:ట్రంప్**

ఇరాన్ తన ఇంధన కేంద్రాలు, చమురు నిల్వలపై దాడులను తప్పించుకోవాలంటే చర్చలు ఒక్కటే మార్గమని చెప్పారు. లేకుంటే వారి ఇంధన కేంద్రాలను నేలమట్టం చేస్తామని హెచ్చరించారు. "హార్ముజ్ జలసంధి నుంచి ఎనిమిది చమురు నౌకలను వెళ్లేందుకు ఇరాన్ అనుమతించింది. ఇది అమెరికాకు ఇరాన్ ఇచ్చిన

-మిగతా 2 లో

# ఏప్రిల్ 25న పార్టీ ప్రకటన

## పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా




- మేడ్చెల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
- శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన

**నిజామాబాద్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు

-మిగతా 2 లో

## ఇండియా స్ఫూర్తితో కృషి చేయాలి

మొదటి తరువాయి




ఆర్థిక, వాణిజ్య స్థిరత్వాన్ని కాపాడుకోవడమే ప్రాధాన్యమని, ప్రజాప్రయోజనాలను పరిరక్షించడమే లక్ష్యంగా అంతా పని చేయాలని తెలిపారు. ఎరువుల నిల్వ, పంపిణీపై ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేయాలని రాష్ట్రాల సీఎంలకు మోడీ ఆదేశించారు. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన తర్వాత ప్రధాని ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, యూపీ, పంజాబ్, గుజరాత్, జమ్మూకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉన్నందున ఎన్నికలు జరిగే రాష్ట్రాల సీఎంలు పాల్గొనలేదు. అలాగే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్‌షాలు కూడా పాల్గొన్నారు. కాగా ఎన్నికలు జరిగే ఈ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంత చీఫ్ సెక్రెటరీలతో విడిగా క్యాబినెట్ సెక్రెటేరియట్ సమావేశం జరపనుంది. మార్చి 25న ప్రభుత్వం అఖిలపక్షం నిర్వహించి పశ్చిమాసియాలో తలెత్తిన పరిస్థితులను వివరించింది. ఇంధన సంక్షోభం తలెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, సవివరమైన ప్రణాళికలను ఆ సమావేశంలో వివరించారు. ఈ ఇంధన సంక్షోభం సుదీర్ఘ కాలం కొనసాగే అవకాశం వుందంటూ ఈ నెల 23న లోక్‌సభలో మాట్లాడుతూ ప్రధాని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో అందరం కలిసి ఎలా ఎదుర్కొన్నామో ఇప్పుడు కూడా దేశం అందుకు సన్నద్ధంగా వుండాలని కోరారు.

## నేటి నుంచి ఐపీఎల్

మొదటి తరువాయి

కనిపిస్తున్నది. పొట్టి ప్రపంచకప్‌తో కోట్లాది మంది అభిమానుల కల నెరవేరిన వేళ ఐపీఎల్ రెట్టింపు క్రేజ్‌తో దుమ్మురేపే అవకాశముంది. శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్‌ఆర్‌హెచ్) జట్ల మధ్య పోరుతో ఐపీఎల్‌కు అధికారికంగా తెరలేవనుంది. గతానికి భిన్నంగా ఈసారి ఎలాంటి ఆరంభ వేడుకలు లేకుండానే ఐపీఎల్ సాదాసీదాగా మొదలుకానుంది.

గతేడాది తొక్కిసలాటలో మరణించిన 11 మందికి నివాళిగా ఈసారి ప్రారంభ కార్యక్రమాన్ని మినహాయించారు. వారికి మద్దతుగా నిలిచేందుకు స్టేడియంలో 11 సీట్లను మృతుల కుటుంబాలకు కేటాయించారు. దీనికి తోడు మ్యాచ్ రోజు ఆర్‌సీబీ ప్లేయర్లంతా 11 నంబర్ జెర్సీ ధరించి ప్రాక్టీస్‌లో పాల్గొననున్నారు. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ నిరుడు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడిన ఆర్‌సీబీ మరోమారు అదే ఫీట్‌ను పునరావృతం చేయాలని చూస్తున్నది. పరుగుల వరద పారే అవకాశమున్న చిన్నస్వామిలో సన్‌రైజర్స్‌ను తొలి పోరులో ఎలా ఎదుర్కోవాలనే దానిపై దృష్టి పెట్టింది. స్టార్ బౌలర్ల గైర్హాజరీలో ఇరు జట్లు ఒకింత బలహీనంగా కనిపిస్తున్నా.. బ్యాటింగ్ పరంగా చాలా బలంగా ఉన్నాయి. చిన్నస్వామి ఫ్లాట్ వికెట్‌పై ఈసారి 300 మార్క్ టచ్ అవుతుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓవైపు ఇషాన్ కిషన్, అభిషేక్‌శర్మ, హెడ్, క్లాసెన్‌తో హైదరాబాద్ దుర్భేద్యంగా కనిపిస్తుంటే..కోహ్లీ, డేవిడ్, సాల్ట్, బెతెల్, రజత్, షెఫర్డ్‌తో ఆర్‌సీబీ అంతే పటిష్టంగా ఉంది.

## నేపాల్ ప్రధానిగా బాలేంద్ర షా ప్రమాణం

మొదటి తరువాయి

నేపాల్ 47వ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 35 ఏండ్ల షా ఆ పదవి చేపట్టిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డ్ సృష్టించారు. గురువారం ఆయన ప్రతినిధుల సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## హెచ్-1బీ వీసాదారుల వేతనాల పెంపు!

### విదేశీయుల నియామకాలను తగ్గించేందుకే..




**వాషింగ్టన్**

అమెరికాలో పనిచేస్తున్న హెచ్-1బీ వీసాదారులు, ఇతర విదేశీ కార్మికుల వేతనాలు పెంచాలని యోచిస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగం ప్రకటించింది. అమెరికన్ల ఉద్యోగాలను కాపాడేందుకు ఆ దేశ కార్మిక శాఖ ఈ ప్రతిపాదన చేసింది. ప్రస్తుతం అమెరికన్లకు ఆయా కంపెనీలు తక్కువ వేతనాలు చెల్లించడం, జీతం ఎక్కువ డిమాండ్ చేసిన వారిని ఉద్యోగాల్లోంచి తీసేసి తక్కువ వేతనానికి పనిచేసే వలస కార్మికులను నియమించుకుంటున్నాయని ఆరోపణలు ఉన్నాయి. దానిని నిరోధించడానికి అమెరికా కార్మిక శాఖ ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చింది.దీని కారణంగా అమెరికా దేశస్థులకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు రావడమే కాక, వారికి ఉద్యోగ భద్రత ఏర్పడుతుందని పేర్కొన్నది. ఈ కొత్త నిబంధనల ప్రకారం అమెరికాలోని కంపెనీలు హెచ్-1బీ వీసా, కొన్ని రకాల గ్రీన్‌కార్డు విభాగాలకు చెందిన విదేశీ కార్మికులను నియమించుకుంటే వారికి గణనీయంగా అధిక వేతనాలు తప్పనిసరిగా చెల్లించాలి. అమెరికన్ల జీతాలను తగ్గించడాన్ని నిరాకరించే లక్ష్యంతో ట్రంప్ యంత్రాంగం ఈ నిబంధనలను ప్రతిపాదించిందని బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఈ చర్య విదేశీ కార్మికులకు అమెరికన్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందేలా నిర్ధారిస్తుందని పేర్కొన్నది.


## అంగరంగ వైభవంగా సీతారామ కల్యాణం

మొదటి తరువాయి

రూ.351 కోట్లతో పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, దనసరి సీతక్కతో కలిసి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ పనులను పూర్తి చేస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా ప్రకటించారు.

**మిథిలా స్టేడియం కళ్యాణ శోభితం**

భద్రాచలంలోని మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతారామస్వామి తిరుకళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర నలుమూలలు, వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శుక్రవారం ఉదయం 9:30 గంటల తర్వాత శంకు, చక్ర, ధనుర్బాణాలను ధరించి సీతారామ, లక్ష్మణ సమేతంగా ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి పల్లకీలో మిథిలా స్టేడియంలోని కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం గావించి కల్యాణం కోసం ప్రత్యేకంగా



తయారు చేసిన వస్త్రాలను సీతారాములకు ధరింప చేశారు. భక్త రామదాసు చేయించిన చింతాకు పతకం సీతమ్మకు, పచ్చల హారం రామయ్యకు అలంకరించారు. లక్ష్మణుడికి రామమాడ ధరింపజేశారు. చైత్రశుద్ధ నవమి అభిజిత్ లగ ముహూర్తం రాగానే వధూవరులైన సీతారాముల తలలపై జీలకర్ర, బెల్లం ఉంచారు. అనంతరం శ్రీరామదాసు చేయించిన మూడు బొట్లు ఉన్న మంగళసూత్రానికి పూజలు నిర్వహించి, ఆ తాళిని సీతమ్మ వారి మెడలో కట్టడంతో కల్యాణ క్రతువులో కీలక ఘట్టం ముగిసింది. ముత్యాలు కలిపిన, గోటితో ఒలిచిన తలంబ్రాలను వధూవరులైన సీతారాములపై పోశారు. సీతారాములకు తాత్కాలిక నివేదన ఇచ్చి, బ్రహ్మముడి వేసి మంగళహారతి అందించారు. తర్వాత సీతారాములను వేడుకగా పల్లకీలో భద్రాచలం వీధుల్లో ఊరేగించి ఆలయంలోనికి తీసుకెళ్లారు. శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారికి పట్టాభిషేకం నిర్వహిస్తారు. దీనికి రాష్ట్ర గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా హాజరుకానున్నారు.

## సిద్దిపేటపై కాంగ్రెస్ గురి

మొదటి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మాజీ ముఖ్యమంత్రి కూతురు కల్వకుంట్ల కవిత సైతం సిద్దిపేట నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. దాంతో బీఆర్ఎస్, కాంగ్రెస్, కవిత నూతనంగా ఏర్పాటు చేసే పార్టీ పోటీ పడనున్నాయి. సీఎం వ్యాక్తలు రాజకీయ చర్చకు తెరలేపారు. అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండున్నరేండ్ల గడువు ఉన్నప్పటికీ సిద్దిపేట నియోజకవర్గంలో పోటీపై ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఇప్పటినుంచే సవాళ్లు.. ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. బీఆర్ఎస్ ముఖ్యనేత హరీశ్‌రావు ఈ నియోజకవర్గం నుంచి ఓటమి లేకుండా వరుసగా విజయం సాధిస్తూ బీఆర్ఎస్‌కు కంచుకోటగా మార్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ ఆయన తన పట్టును నిలబెట్టకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఏడు చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గెలుపులో హరీశ్‌రావుదే కీలక పాత్ర. ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లోనూ బీఆర్ఎస్ పట్టు నిలుపుకుంది. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. 'సిద్దిపేటలో 35 సంవత్సరాల నుంచి ఒకే కుటుంబానికి అధికారం కట్టబెట్టారు.. ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి' అని ప్రజలను కోరుతూ మంత్రి పదవి ఆఫర్ ఇచ్చి పరోక్షంగా హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. ఇందుకు స్పందించిన హరీశ్‌రావు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినే సిద్దిపేట నుంచి పోటీకి దిగాలని ప్రతి సవాల్ విసిరారు.

సిద్దిపేటలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కసరత్తులు..

సిద్దిపేట నియోజకవర్గంలో ఎలాగైనా హరీశ్‌రావును ఓడించి కాంగ్రెస్ గెలవాలనే లక్ష్యంగా మంత్రి పదవిని నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి ఆశ చూపారు. ఇక ఆ దిశగానే కాంగ్రెస్ పార్టీ కసరత్తులు చేస్తున్నది. ఉమ్మడి జిల్లాలో నారాయణఖేడ్, మెదక్, అందోలు, హుస్నాబాద్‌లో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలిచారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి గెలిచిన పొన్నం ప్రభాకర్ మంత్రిగా కొనసాగుతున్నారు. దాంతో ఎలాగైనా సిద్దిపేట నియోజకవర్గంలో హరీశ్‌రావును ఓడించాలని మంత్రి పొన్నం పథకం రచిస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటనతోనే బహిర్గతమైంది. కాగా, సంగారెడ్డి, సిద్దిపేట, నర్సాపూర్, జహీరాబాద్, దుబ్బాక, పటాన్‌చెరు, గజ్వేల్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రితో పాటు పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఇందులో భాగంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పాదయాత్ర-శ్రమదానం చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి ఉమ్మడి జిల్లా బాధ్యతలు అప్పగించడంతో పాటు సిద్దిపేట, మెదక్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రణాళికలు రచిస్తున్నారు.

## ఏప్రిల్ 25న పార్టీ ప్రకటన

మొదటి తరువాయి

. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జిల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

## పెరుగుతున్న ఉద్రిక్తతలు

మొదటి తరువాయి

'కానుక' అని చెప్పుకొచ్చారు.

**ఐక్యరాజ్యసమితికి ఇరాన్ లేఖ**

అమెరికా, ఇజ్రాయెల్‌లపై ఇరాన్ సంచలన ఆరోపణలు చేసింది. ఆ రెండు దేశాలవి ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదమని అభివర్ణించింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితికి ఇరాన్ ఓ లేఖ రాసింది. తమ దేశ సీనియర్ ఉన్నతాధికారులు, విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చి, పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాగెర్ ఘాలిబాఫ్‌లను హత్య చేసేందుకు అమెరికా, ఇజ్రాయెల్ కుట్ర పన్నాయని ఆ లేఖలో పేర్కొంది. ఈ లేఖను ఐక్యరాజ్యసమితి (యూఎన్) సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్, యూఎన్ భద్రతా మండలి అధ్యక్షుడికి యూఎన్‌లోని ఇరాన్ శాశ్వత ప్రతినిధి అమీర్ సయ్యిద్ ఇరావని గురువారం అందించారు. ఈ వివరాలతో ఇరాన్ అధికారిక న్యూస్ ఛానల్ ఒకటి వార్తా కథనాన్ని ప్రసారం చేసింది. అమెరికా, ఇజ్రాయిల్‌లు ఉద్దేశపూర్వకంగానే ఈ హత్యలకు పాల్పడుతున్నాయని వివరించింది. ఈ విధంగా కుట్రలు చేయడం అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలకు విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేసింది. ఒకవేళ ఇరాన్ హై ర్యాంకింగ్ అధికారులపై దాడులు జరిగితే, అది శాంతియుత అంతర్జాతీయ సంబంధాలను దెబ్బతీస్తుందని హెచ్చరించింది. అరబ్ దేశాల తీరుపై కూడా ఇరాన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా సైన్యానికి సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సహకారాన్ని అందించడం విచారకరమని పేర్కొంది. ఈ అరబ్ దేశాలు అంతర్జాతీయ చట్టాలను కాలరాస్తున్నాయని వివరించింది. సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు అమెరికాకు సైనికపరమైన ఆశ్రయం ఇవ్వడాన్ని ఆపాలని సూచించింది.

## పకడ్బందీగా పెట్రో ఉత్పత్తుల సరఫరా

మొదటి తరువాయి

పలు అంశాలను ప్రదాని దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీఎస్ ఆధ్వర్యంలోని కమిటీ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని తెలిపారు. 33 జిల్లాల్లోనూ గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాల బ్లాక్ మార్కెట్ నిరోధానికి కమిటీలు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించినట్టు తెలిపారు. ప్రాధాన్య క్రమంలో ఆస్పత్రులు, పాఠశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నట్టు వివరించారు. స్టాక్, రోజువారి వినియోగంపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో సాధారణ రోజుల్లో రోజుకు 36,189 కిలో లీటర్ల పెట్రోల్, డీజిల్ వినియోగం జరుగుతుందనీ, ప్రస్తుతం 1,88,210 కిలోలీటర్ల నిల్వలు ఉన్నట్లు సీఎం వివరించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో అపోహలు, భయాందోళనలు కలిగేలా పోస్టులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు సీఎం తెలిపారు. తెలంగాణలో శిలాజ ఇంధనాలపై (బొగ్గు,చమురు,గ్యాస్) ఆధారపడడం తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈవీలపై వంద శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించామన్నారు. ఈవీల తయారీ, బ్యాటరీ ఎకోసిస్టమ్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు సీఎం మోడీ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో 1.20 లక్షకుపైగా ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రిట్రోఫిట్టింగ్ ద్వారా ఈవీలుగా మార్చే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పట్టా భూమి కబ్జా చేశాడని తహసీల్దార్‌కు ఫిర్యాదు

**హుస్నాబాద్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట రామవరం గ్రామానికి చెందిన కంసాని రాజిరెడ్డి తన భూమిని ఎడుమల రాజిరెడ్డి తండ్రి బాల్‌రెడ్డి అక్రమంగా కబ్జా చేశాడని స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.రాజిరెడ్డి తన పిర్యాదులో, గ్రామంలో కొంత భూమిని అమ్ముకున్నప్పటికీ, తనకు సంబంధించిన భూమిని కూడా కబ్జా చేశారని పేర్కొన్నారు. తనకు తెలియకుండా దొంగ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.తన సమస్య పరిష్కారం అయ్యే వరకు రిజిస్ట్రేషన్ చేయకూడదని, గ్రామంలో విచారణ జరిపించి న్యాయం చేయాలని, తన భూమిని తిరిగి అప్పగించాలని అధికారులను కోరారు.

# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.





**దేవరకొండ మార్చి 27. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ పాల్గొని స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా, సత్యనిష్ఠకు ఆదర్శంగా నిలిచిన మహానుభావుడని పేర్కొన్నారు. రాముని జీవితం నీతి, న్యాయం, కర్తవ్యబోధలను నేర్పుతుందని, ప్రతి ఒక్కరూ రాముడి చూపిన మార్గంలో నడుస్తూ సద్గుణాలను అలవర్చుకోవాలని సూచించారు.సమాజంలో పరస్పర గౌరవం, సహనం, సత్యనిష్ఠ వంటి విలువలను పెంపొందించుకోవడం ద్వారా ఆదర్శవంతమైన పౌరులుగా ఎదగగలమని అన్నారు. అలాంటి పౌరుల సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజల మధ్య ఐక్యత, సౌహార్దం పెంపొందిస్తూ, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా సమాజం శాంతి, సమృద్ధి వైపు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, రామ భక్తులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ మట్ట యాదమ్మ



**వెల్దండ, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలోని 8వ వార్డులో శుక్రవారం సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శశిపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎర్రశ్రీను, వార్డు సభ్యులు పిల్లి దేవేందర్, జంగిలి సునీత ఆనంద్, పాలాది మల్లీశ్వరి రంగనాథం, ముదికొండ కవిత రమేష్, పసునోజు వాణి పురుషోత్తం, గుద్దటి కిష్టల్, గోసుల కొండయ్య, మసిగుండ్ల వెంకటేష్, మారేపల్లి మంజుల శ్రీను, శిరుశనగండ్ల శేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్, కాంగ్రెస్ నాయకులు ఎండీ రషీద్, మాసుల బాలరాజు, పుట్టా యాదయ్య, అన్నెపు వెంకటయ్య, రేవల్లి రాజు, తుంగ శ్రీను, మట్ట నాగార్జున, అన్నెపు ప్రశాంత్, బస్నమోని శివ, వడ్డే రమేష్, కాటమోని యాదయ్య, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**కరీంనగర్ జిల్లా/ పెద్దపల్లి ,**
**మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీరామనవమి వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్ గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. కొండగట్టు దేవాలయం నుంచి వచ్చిన పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పండుగలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తోందని, ప్రజలు ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ 6వ డివిజన్‌లో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్ మేకల వెంకటేష్ హాజరయ్యారు. కార్పొరేటర్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి సమర్పించారు. మేయర్ మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని



ప్రార్థించారు.పాలకుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సర్పంచులు, ఉప సర్పంచులు శోభాయాత్రలో తలంబ్రాలు, పుస్తేమట్టేలు, ఎదుర్కొల్ల కార్యక్రమాలను మేళతాళాలతో నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు చేసి అభిజిత్ ముహూర్తంలో కళ్యాణం జరిపారు. ఆలయ ప్రాంగణం శ్రీరామనామ స్మరణతో మార్మోగింది. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ దంపతులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ అధికారులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని శాస్త్రినగర్, శాంతినగర్, శ్రీరామ్‌నగర్, రంగంపల్లి ప్రాంతాల్లో కూడా శ్రీరామనవమి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు, గ్రామ ప్రజలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మార్కెట్ చైర్మన్, పలు గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# కళలను కాపాడుదాం

## భావితరాలకు మన సంస్కృతిని తెలియపరచడం

**హుస్నాబాద్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కోహెడ మండలం నారాయణపురం గ్రామంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం ఘనంగా జరిగింది. తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం మండల కన్వీనర్ గుండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరై రంగస్థల కళాకారులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేస్తుందని, ప్రతి కళాకారుడు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రంగస్థలం మన సంస్కృతి,




సంప్రదాయాలు, భావోద్వేగాలకు ప్రతిబింబమని, అది కేవలం వినోదం కాక సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతి పాత్రలో ఒక జీవితం, ప్రతి సంభాషణలో ఒక సత్యం, ప్రతి ప్రదర్శనలో ఒక సందేశం దాగి ఉంటుందని ఆయన అన్నారు. కళాకారుల శ్రమ, నిబద్ధతతో ఈ కళ తరతరాలకు అందుతోందని, గ్రామీణ స్థాయిలోనైనా మహానగరాల్లోనైనా రంగస్థలం మన సంస్కృతిని నిలబెట్టే శక్తిగా కొనసాగుతోందని ఆయన అభినందించారు. కళలను కాపాడుకుందాం, భావితరాలకు మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్దాం అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరి పుష్పలత, ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గవ్వ వంశిధర్ రెడ్డి, హనుమాన్ దేవాలయ కమిటీ అధ్యక్షుడు రమేష్, సన్మాన గ్రహీతలు బుర్ర మల్లయ్య గౌడ్, సంపత్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, మహిళ కోలాట బృందాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్, స్వీపర్స్, వాచ్మెన్ సమావేశం విజయవంతం చేయాలి

- పున్నం రవి

**కరీంనగర్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి కరీంనగర్ డాక్టర్ స్ట్రీట్ వద్ద సెక్యూరిటీ గార్డ్స్‌తో సమావేశమై మాట్లాడుతూ, జిల్లాలోని సెక్యూరిటీ ఏజెన్సీలు, షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాల్స్, బ్యాంకులు, ఏటీఎంలు, ఎల్ఐసి, వాహనాల షోరూమ్స్, కార్పొరేట్ హాస్పిటల్స్, విద్యాసంస్థలు, అపార్ట్మెంట్లు, వాణిజ్య సముదాయాల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది, వాచ్మెన్, స్వీపర్స్, ఆఫీస్ బాయ్స్ అధికంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువకులేనని తెలిపారు.ఈ కార్మికులను బానిసలుగా పని చేయించుకుంటూ ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలు లాభాలు పొందుతున్నాయని, 2005లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలు (రెగ్యులేషన్) యాక్ట్‌ను సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల



యజమాన్యాలు చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. కనీస వేతనాలు ఇవ్వకుండా, పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించకుండా 7,000--10,000 రూపాయలలోపు జీతాలు చెల్లిస్తూ శ్రమదోపిడీ చేస్తున్నారని తెలిపారు.సెక్యూరిటీ సిబ్బందికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు, ఐడెంటిటీ కార్డులు, యూనిఫామ్, రక్షణ పరికరాలు ఇవ్వాలని, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, సెలవులు, రెస్టు రూములు, వసతి, తాగునీరు, సామాజిక భద్రతలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈనెల 31న మంగళవారం ఉదయం 10 గంటలకు కోతి రాంపూర్ సిఐటియు కార్యాలయం ముకుంద్‌లాల్ మిశ్రా భవనంలో జరగనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని పున్నం రవి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శంకర్, నిరంజన్, భూమయ్య, రాము, పూసాల బక్కయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**మర్రిగూడ, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మండల కేంద్రంలోని తానేదార్‌పల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పురోహితులు యజ్ఞం, యాగం అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ



మహోత్సవాన్ని తిలకించడానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం మంచుకొండ వెంకటేశ్వర్లు, వారి ధర్మపత్నీ కావ్య ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామ్‌రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ, ఉపసర్పంచ్ పొగాకు సైదులు, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, నారాయణరావు, శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

-లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనది.
-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ మార్చి 27. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని కోదండ రామాలయంలో,4వ వార్డులో హరిహర దేవస్థానంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి రోజున ప్రతిఏటా వైభవోపేతంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆయన తెలిపారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించనున్నట్టు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివి ఎన్ రెడ్డి,గాజుల ఆంజనేయులుకౌన్సిలర్ పొట్ట మురళి,పొట్ట మధు,వనం జగదీశ్వర్,గాజుల రాజేష్, జింకల లింగయ్య, , పగిడిమర్రి నాగరాజు,హరిలాల్, పాత్లవాత్ లక్ష్మణ్,నేనావత్ నాగార్జున,జెల్ల అంజి, జింకల మధు,మొత్తిరామ్, సత్తయ్య, నర్సింహ,చారి,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# వర్కాల గ్రామ రైతులకు నష్టపరిహారం పంపిణీ

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.



**దేవరకొండ మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్లగొండ జిల్లా,చింతపల్లి మండలం వర్కాల గ్రామంలో శివన్నగూడెం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహార చెక్కులను శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పంపిణీ చేశారు.చింతపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్కాల గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 73 పరిధిలో భూములు కోల్పోయిన 15 మంది రైతులకు మొత్తం రూ. 3 కోట్ల 4 లక్షల 50 వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రభుత్వం రైతుల పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తోందని, భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా నష్టపరిహారం అందిస్తున్నామని తెలిపారు. రైతులు అందుకున్న నష్టపరిహారాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని తమ కుటుంబ భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని సూచించారు.దేవరకొండ నియోజకవర్గంలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి అయితే వ్యవసాయం అభివృద్ధి చెందడంతో పాటు ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆయన పేర్కొన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రాజెక్టుల కారణంగా భూములు కోల్పోయిన రైతులకు పునరావాసం కల్పించడంతో పాటు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుతో పాటు డిండి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు శాశ్వత సాగునీటి సదుపాయం కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, ఎమ్మార్వో విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణం, నాయకులు ముచ్చర్ల గిరి, పవన్, వెంకటయ్య గౌడ్, చింతపల్లి సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్, వర్కాల సర్పంచ్ కుర్మేటి పుష్పలత ప్రశాంత్, రైతులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


# అనంత విశ్వంలో సుమధుర పదం శ్రీరామ నామం

-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ .



**దేవరకొండ మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).** అనంత విశ్వంలో సుమధుర పదం శ్రీరామ నామమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. దేవరకొండ మండలం ఇద్దంపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సీతారాముల కల్యాణం చూసి తరించిన వారి జన్మ సార్థకం అవుతుందన్నారు. సీతారాముల అనుగ్రహంతో సర్వదోషాలు తొలగిపోతాయని అన్నారు. సీతారాముల జీవితం ఆదర్శప్రాయమైందని అన్నారు. నిజాయితీ, సన్మార్గానికి నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల నుంచి వైదొలగిన తర్వాత జరుపుకుంటున్న పెద్ద పండుగల్లో ఇదొకటని అన్నారు. శ్రీరామచంద్రుడి జన్మదినమైన ఛైత్రశుద్ధ నవమి హిందువులకు అత్యంత విశేషమైన పండుగ. ప్రతి ఇంట్లో ఈ వేడుకను జరుపుకుంటారని అన్నారు. శ్రీరామచంద్రస్వామి మధ్యాహ్నం అభిజిత్ ముహూర్తంలో జన్మించాడు. సత్యమార్గాన్ని అనుసరిస్తూ తండ్రి ఆదేశాన్ని పాటించిన రాముడు ఎన్నో కష్టాలు పడ్డాడు. పద్నాలుగేండ్ల పాటు అడవుల్లో ఉన్న తర్వాత అయోధ్య చేరుకున్నాడు. అప్పుడు జరిగిన శ్రీరామ పట్టాభిషేకం చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని భక్తులు భావిస్తారు. శ్రీ సీతారాముల కల్యాణం జరిగింది కూడా ఇదే రోజే కావడం విశేషం. అందుకే శ్రీరామ నవమి నాడు ఎంతో వైభవంగా సీతారాముల కల్యాణం జరుపుతారు. భక్తులకు పానకం, వడపప్పు పంచిపెడతారని అన్నారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలు భక్తి, శ్రద్ధలతో ఇంటిల్లిపాది శ్రీరామ నవమి వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివి ఎన్ రెడ్డి, మాల్ రెడ్డి అనిత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నూతగంటి రఘు, పేర్ల యాదయ్య, కొమ్ము ఉదయ్, తదితరులు ఉన్నారు.

# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్



**కర్నూలు మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).** కర్నూలు నగరంలోని మున్సిపల్ హై స్కూల్ లో జరిగిన శ్రీ సీతా రాముల కళ్యాణంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ముందుగా స్వామివారి పాదాలను ఆయన తలపై పెట్టుకొని తీసుకొచ్చారు. అనంతరం పూర్ణాహుతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ పాలన రామరాజ్యంలాగే ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ ఏడాది కూడా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని దేవుడిని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి టీజీ శిల్పా భరత్, తల్లి టీజీ రాజ్యలక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

- తీదేడు గ్రామంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం
- ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి .
- తీదేడు గ్రామ సర్పంచ్






**దేవరకొండ మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్).** శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం తీదేడు గ్రామం రామాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకుని సీతా రాములవారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా సాగింది.వేద పండితుల మంత్రోచ్చరణలు,వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా అంగ రంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరిగిందని సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..లోక కళ్యాణం కోసం ఎన్నోత్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని,రాబోయే తరాలకు ఆదర్శనీయమైనదని ఆమె తెలిపారు.సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్రమూర్తులను ప్రార్థించనున్నట్టు ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆమె అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు అందుకున్న అశ్వాల బాలరాజు



**మంచాల, మార్చి 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మంచాల మండల పరిధిలో కుల, మత, వర్గ, పార్టీ వివక్ష లేకుండా విద్యార్థులకు, వికలాంగులకు, వయోజన పేద కుటుంబాలకు తన వంతు సేవా కార్యక్రమాలు అందిస్తున్న అశ్వాల బాలరాజు గురువారం మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు అందుకున్నారు.వసుందర విజ్ఞాన వికాస మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ పురస్కార కార్యక్రమంలో తెలంగాణ భాషా--సాంస్కృతిక శాఖ కమిషనర్ ఏనుగు నర్సింహారెడ్డి రవీంద్రభారతిలో అవార్డులను ప్రధానం చేశారు.

# వినోభా నగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం








**సైనిక్ పురి, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేదపండితుల నేతృత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.కళ్యాణానికి ముందు శ్రీ సీతారాముల ఎదుర్కొల ఉత్సవం జరిగింది. రామచంద్రుని శ్రీమతి శ్రీ సొన్నటి ఇందిర--రామనరసింహులు గృహం నుండి, సీతమ్మవారిని శ్రీమతి శ్రీ జరిపిటీ అంజలిదేవి--ఆంజనేయులు గృహం నుండి దేవాలయానికి ఎదుర్కొని తీసుకువచ్చారు.ఈ కళ్యాణం ఆదర్శ దంపతుల అనుబంధానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని పండితులు పేర్కొన్నారు. వేడిని తట్టుకోవడానికి భక్తులకు మజ్జిగను, కళ్యాణానంతరం వడపప్పు, పానకం, లడ్డు ప్రసాదాన్ని అందించారు. లడ్డు ప్రసాదానికి చల్లా కృష్ణమూర్తి--ఇందిర దంపతులు ద్రవ్యాన్ని సమర్పించారు. అనంతరం అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు 1200 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొని కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించారు.

## కొండరెడ్డిపల్లిలో సామాజిక నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం






**వంగూరు, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వంగూరు మండల పరిధిలోని కొండరెడ్డిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు రామచంద్రమ్మ జ్ఞాపకార్థంగా రామ్‌కీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సంస్థ ప్రతినిధులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండరెడ్డిపల్లి సర్పంచ్, సంస్థ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మామిడిపల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు

-- బైక్ ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



**షాద్‌నగర్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందిగామ మండలంలోని మామిడిపల్లి గ్రామ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ శోభాయాత్రలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ప్రారంభించారు. యువకులు, భక్తులు కాషాయ జెండాలు పట్టుకుని "జై శ్రీరామ్" నినాదాలతో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి మాట్లాడుతూ, "భక్తులు, యువకులు క్రమశిక్షణతో, ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించడం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్, మొదల్లగూడ మాజీ సర్పంచ్ ఉమాప్రవీణ్‌రెడ్డి, మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు, మొదల్లగూడ ఉపసర్పంచ్ విక్రమ్‌రెడ్డి, నాయకులు రఘుపతి రెడ్డి, అశ్రఫ్, రమేష్ గౌడ్, వెంకట్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, వినోద్, కిరణ్ గౌడ్, కారే శ్రీకాంత్, ప్రభాకర్, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


## ఎలిమినేడులో కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణం..



**రంగారెడ్డి జిల్లా , మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఇబ్రహింపట్నం నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల్లోగల రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాల్లో సీతారాముల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎలిమినేడులో గ్రామంలోని రాములోరి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సీతారాములను పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి కల్యాణం జరిపించారు. ఎలిమినేడులో శ్రీ సీతారామ కల్యాణోత్సవంలో బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణలు, బాజా బజంత్రీలతో సీతమ్మ, రామచంద్రస్వామి వార్ల కల్యాణం కమనీయంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి దంపతులు , కుటుంబ సభ్యులు తో కలిసి సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి వచ్చి పూజలు నిర్వహించారు. సీతారాముల ఆశీర్వాదాలను తీసుకున్నారు. ఈ కల్యాణోత్సవానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# చౌడమ్మగుట్టలో కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం



**షాద్‌నగర్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా పట్టణంలోని చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేదమంత్రోచ్చారణల మధ్య, భక్తుల జయజయధ్వానాలతో సీతారాములు ఒకటయ్యారు. ఈ వేడుకకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మాజీ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కళ్యాణ విశేషాల్లో భాగంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శ్రీరాముని విగ్రహాన్ని, మాజీ కౌన్సిలర్ లతాశ్రీ సీతమ్మ విగ్రహాన్ని, చైర్మన్ బసవేశ్వర్ లక్ష్మణుని విగ్రహాన్ని ధరించి మంగళవాయిద్యాల మధ్య కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రామరాజ్యం అంటే ధర్మం, న్యాయం, సమానత్వంతో కూడిన పాలన. ప్రజలందరూ భక్తి మార్గంలో నడుస్తూ శ్రీరాముని ఆశీస్సులు పొందాలి" అని సూచించారు. కళ్యాణం అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎండ తీవ్రత దృష్ట్యా పలువురు దాతలు చల్లని తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య బృందం, ఈవో, మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం





**యాచారం మార్చి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**


శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మొండి గౌరెల్లి గ్రామంలో సీతారామ కళ్యాణం మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సీతారాముల కల్యాణ మహోత్సవం గ్రామపంచాయతీ సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లారెడ్డి దంపతులు సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోలన్ పుష్పమ్మ బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భోజనతాంబూలాలు స్వీకరించి ఆనందం వెళ్ళబుచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడూర్‌లో రైతులకు ప్లాస్టిక్ ట్రేల పంపిణీ



**తాడూర్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తాడూర్ మండలంలోని మేడిపూర్ గ్రామంలో రైతులకు కూరగాయల పెంపకానికి ఉపయోగపడే ప్లాస్టిక్ ట్రేలు, సేంద్రియ ఎరువుల తయారీకి వర్మీ కంపోస్ట్ బెడ్లు, అదనపు ఆదాయ వనరుగా తేనెటీగల పెంపకానికి బాక్సులను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఉత్పత్తిని పెంచుకోవాలని సూచించారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి రైతు సాంకేతికతను వినియోగించి లాభాలను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ రామచంద్రరెడ్డి, తాడూర్ సర్పంచ్ మల్లయ్య, మేడిపూర్ సర్పంచ్ మల్లయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం



**ఇబ్రహింపట్నం, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** యాచారం మండల పరిధిలోని నక్కర్త--మేడిపల్లి హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదపండితులు ప్రవీణ్‌కుమార్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య, బాజా బజంత్రీల సవ్వడిలో సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. మేడిపల్లి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జరిగిన ఈ మహోత్సవానికి సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ దంపతులు హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. గ్రామ ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సీతారాముల దివ్య ఆశీస్సులు పొందారు. కళ్యాణం అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు ఆనందోత్సాహాలతో సీతారాముల ఊరేగింపును నిర్వహించి పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ మట్ట యాదమ్మ



**వెల్దండ, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలోని శ్రీ భూధర్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ మాట్లాడుతూ, "శ్రీరామ కళ్యాణోత్సవంలో కుటుంబంతో పాల్గొనడం ఎంతో సంతోషకరం. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. ప్రజల సంక్షేమమే నా ధ్యేయం" అని తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సీతారాముల దివ్య ఆశీస్సులు పొందారు.

## బీడీఎల్ కాలనీలో ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు



**మహేశ్వరం, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శంషాబాద్ జోన్ బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్ బీడీఎల్ కాలనీలో కాలనీ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణాన్ని తిలకించడానికి కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భజన బృందం చక్కని దైవభక్తి గీతాలతో భక్తులకు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని పంచింది. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అసోసియేషన్ సభ్యులు త్రాగునీరు, వడపప్పు, పానకం, అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. కాలనీ అసోసియేషన్ సభ్యుడు విజయేందర్‌కుమార్ (బిట్టు) మాట్లాడుతూ, “గత ఆరు సంవత్సరాలుగా సభ్యుల సహకారంతో సీతారాముల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నాం. భారతదేశ ప్రజలు దైవభక్తి, దేశభక్తి కలిగి ఉన్నప్పుడే నిజమైన హిందువులమని చాటి చెప్పాలి. భిన్న మతాలు ఉన్న మన దేశంలో హిందూ జాతి ఐక్యతను కాపాడుకోవాలి. ఈ పండుగలు తరతరాలకు హిందూ మతం వైభవాన్ని తెలియజేయాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఠాకూర్ ఉమేష్‌సింగ్, నరేందర్, ప్రవీణ్, నాగరాజు, రాములు గౌడ్, కొలుగూరి కిరణ్, నందికొండ రమేష్, సుంచు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముస్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం..



**ఆమనగల్లు,మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు ముస్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా నూతన పాలకవర్గం పనిచేస్తుందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి తెలిపారు. శుక్రవారం ముస్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఆదర్శనగర్ కాలనీలో ఛైర్మన్ పత్యనాయక్, ఆ వార్డు కౌన్సిలర్ సునీత ప్రశాంత్ లతో కలిసి పర్యటించి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. వార్డుల్లో డ్రెయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులతో పాటు అమృత్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. 15 వార్డుల్లో సమస్యల పరిష్కారంతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మొక్తల వెంకటయ్య, సర్పంచ్ మండ్లి రాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, మాజీ కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్, అబ్దుల్ ఖాదర్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అలీమ్, ఎన్‌ఎస్‌ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, కరీం, రవి రాథోడ్, రఫీ, వెంకటేష్, నర్సింహ, శేఖర్, దినేష్ రాజేందర్ నాయక్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ సయ్యద్ జలాలోద్దీన్ షావాలి గందోత్సవం



**ఆమనగల్లు,మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అమనగల్లు పట్టణంలో గురువారం రాత్రి హజ్రత్ సయ్యద్ జలాలోద్దీన్ షావాలి గందోత్సవాన్ని పట్టణంలోని మైనార్టీ నాయకులు, యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఖలీల్, యండి అలిబేగ్, ఎండి మౌజమ్, చాంద్ పాష ల ఇంటి నుండి బయలుదేరిన గంధంలో పెద్ద సంఖ్యలో ముస్లీం సోదరులు పాల్గొని పుర వీదులగుండ గందోత్సవంతో భారీ ర్యాలీ నిర్వహించారు. నారే తక్బీర్ – నారే రీసాలత్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం హజ్రత్ సయ్యద్ జలాలోద్దీన్ షావాలి దర్గా వద్దకు గందోత్సవాన్ని తీసుకువచ్చి సమర్పించారు. మౌలానా అబ్దుల్ వాహెద్ ఆధ్వర్యంలో ప్రత్యేక దువ్వ ప్రార్థనలు, సాలామ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరాముని స్ఫూర్తితో జీవితం పావనం కావాలి - కావలి దశరథ







**మహేశ్వరం, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి కావలి దశరథ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కావలి దశరథ మాట్లాడుతూ, “ఒక కొడుకుగా, సోదరుడిగా, భర్తగా, తండ్రిగా, స్నేహితుడిగా, రాజుగా శ్రీరామచరితం అన్ని విధాలా ఆదర్శప్రాయం. ఆ మహనీయుడి జీవితం మన జీవన గమనానికి తారకమంత్రం. ధర్మం నిలిచిన చోటే శ్రీరాముడు --- మన హృదయం ఆయన ఆలయం కావాలి. సత్యం నడిచిన ప్రతి మార్గం శ్రీరాముడిదే, ఆ మార్గంలో నడిచే మన జీవితం పవిత్రం కావాలి. మనసులో ధర్మం వెలిగితే ప్రతి శ్వాసలో శ్రీరాముడు --- అదే నిజమైన రామనవమి ఉత్సవం. భక్తి అనేది కేవలం ప్రార్థన కాదు, అది జీవితం నడిపే మార్గదర్శి. ఇంటిలో శాంతి, మాటలో నిజాయితీ, హృదయంలో విశ్వాసం --- ఇవే శ్రీరాముని ఆశీర్వాదాల రూపాలు” అని అన్నారు. అలాగే ఆయన, “ప్రతి మనసులో రాముడు నివసిస్తే ప్రతి రోజు రామనవమి అవుతుంది. లోకకళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన సీతారాముల పవిత్ర బంధం అజరామరం. తరతరాలకు ఆదర్శనీయమైనది. సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖసంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని” ప్రార్థించారు. ఈ మహోత్సవానికి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని దర్శించారు. కావలి దశరథ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# సీఎస్సీ సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలి





**– భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్**

**ఆమనగల్లు, మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సీఎస్సీ సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలనీ, భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన జీవో నెం. 12ను సవరించి, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమనగల్లు, జంగారెడ్డి పల్లి, ముర్తుజపల్లి లలో ఆ సంఘం నాయకులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల కార్డులు రెన్యూవల్, పెండింగ్ క్లెయిమ్స్‌కు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలకు పెంచుతూ, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ మూడు స్కీములను ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు వేయాలని ప్రభుత్వం జీవో 12ను విడుదల చేసిందని గుర్తు చేశారు. జీఓ విడుదలైన రెండు రోజులకే ట్రెయిల్ ఆర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా రూ.346 కోట్లు ప్రయివేట్ బీమా కంపెనీలకు బదిలీ చేశారని పేర్కొన్నారు. కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేని హెల్త్ టెస్టులు చేస్తూ రూ.500 కోట్లకు పైగా ఆ సంస్థకు ఇచ్చి వెల్ఫేర్ బోర్డు సెస్సు నిధులు దుబారా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర చట్టం, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు, సీఎస్సీ సంస్థకు వందల కోట్లు కట్టబెట్టడం అన్యాయమని తెలిపారు. ప్రభుత్వం ఆ జీవో12ను సవరించి ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌కు నిధులు విడుదల చేయాలని కోరారు. రెన్యూవల్ కాని 13 లక్షల మంది కార్మికుల లేబర్ కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు భవన నిర్మాణ సంఘం గౌరవ అధ్యక్షులు గంగిశెట్టి సురేందర్, కార్యదర్శి నాగిళ్ల యాదయ్య, ముఖ్య సలహాదారుడు ముక్కేరి కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు పి. శ్రీను, జంతుక జంగయ్య, తలారి నర్సింహా, ఆనంద్, నిరంజన్, మహమ్మద్ బాబా, కందూరి నర్సింహా, పల్లె బుచ్చయ్య, ఉప్పుల అల్లాజీ, వస్పుల చంద్రయ్య, తోట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిర్సనగండ్ల బ్రహ్మోత్సవాల భక్తుల సౌకర్యార్థం చలివేంద్రం ప్రారంభించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



**మాడుగుల, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాడుగుల మండల పరిధిలోని ఇర్విన్ గ్రామంలో సిర్సనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శుక్రవారం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “వేసవి కాలంలో భక్తులకు తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించడం గొప్ప సేవ. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయి. యువత ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేయాలి” అని పేర్కొన్నారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. అదేవిధంగా ఇర్విన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతి గౌడ్, వార్డు సభ్యులు పల్లెటి రాములు, బావండ్లపల్లి నరేష్, ఆర్కంటి కిరణ్, కాంగ్రెస్ నాయకులు సూదిని శేఖర్‌రెడ్డి, బొడ్డు యాదయ్య, పగుడాల కొండయ్య, బొడ్డు శంకర్, సయ్యద్ మీర్, గాదెమోని మల్లేష్ గౌడ్, సయ్యద్ సలీం, గాదెమోని చంద్రశేఖర్, జవాజి మొగులాల్ గౌడ్, ఎనమల గోవర్ధన్, జవాజి కాటంగౌడ్, బూడిది జంగయ్య, మసూద్, బాతుక కొండల్ యాదవ్, సీమర్ల పవన్, కొప్పుల నాగరాజు, మహిముద్, శ్రీకాంత్‌తో పాటు యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవరకొండలో బిఎస్ఐ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



**దేవరకొండ, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేవరకొండ పట్టణ కేంద్రంలోని ప్రముఖ బౌద్ధుడు డా. ఏకుల రాజారావు నివాసం రాజా గృహంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బిఎస్ఐ) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి గౌరవ సలహాదారులుగా డా. ఏకుల రాజారావు, అధ్యక్షులుగా శేఖర్ కామేపల్లి, ఉపాధ్యక్షులుగా సల్వాది పెద్దులు, ప్రధాన కార్యదర్శిగా ఏకుల సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వింజమూరి సత్యనారాయణ, కోశాధికారిగా బత్తుల దినేష్, సభ్యులుగా ఎన్. రత్నగిరి ఎన్నికయ్యారు. అధ్యక్షుడు శేఖర్ కామేపల్లి మాట్లాడుతూ, “పరమపూజ్య బోధిసత్వ డా. బి.ఆర్. అంబేద్కర్ స్థాపించిన బిఎస్ఐ ద్వారా బుద్ధుని బోధనలు అన్ని వర్గాల ప్రజలకు చేరవేయడం మా ప్రధాన లక్ష్యం. ఈ డివిజన్ కమిటీ ఆ దిశగా ముందుకు సాగుతుంది” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు శంకు హరి, ప్రధాన కార్యదర్శి నామ వెంకటేశ్వర్లు, కోశాధికారి శంకు లింగయ్య, సభ్యుడు ఎం. సూర్యనారాయణ పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మాడుగుల శివారులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వెలికితీత



**మాడుగుల, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాడుగుల శివారులో అవురుపల్లి వెళ్లే దారిలోని మిర్చి ఫ్యాక్టరీ వద్ద గల కాలువలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వెలికితీయబడింది. సమాచారం అందుకున్న మాడుగుల పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని పరిశీలించగా, దాదాపు 50 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తి శవం కాలువ ర్యాంప్ వద్ద కనిపించింది. అతనికి కేవలం తెలుపు రంగు టీ షర్ట్ మాత్రమే ఉన్నది. చుట్టుపక్కల విచారణలో, రెండు రోజుల క్రితం ఇదే వ్యక్తి మతిస్థిమితం లేకుండా అవురుపల్లి గ్రామంలో తిరుగుతున్నాడని తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఎవరికైనా ఈ వ్యక్తి వివరాలు తెలిసినచో మాడుగుల పోలీస్ స్టేషన్ నంబర్ 8712662674, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాడుగుల నంబర్ 8712662365 లేదా సబ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ నంబర్ 8712662385 కి తెలియజేయవలసిందిగా సబ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్



**మాడుగుల, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాడుగుల మండలం నాగిళ్ళ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదం పొందారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, “స్వామివారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకూర్ల సంతోషరాజు గౌడ్, ఉపసర్పంచ్ కంచరపెల్లి సత్తయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండ నరసింహ, వార్డు సభ్యుడు బొల్లు కిట్టు, సీనియర్ నాయకులు పాలకుర్ల వెంకటయ్య, ఉడుతల యాదయ్య, యాదయ్య సోమయ్య, రఘుపతి యాదగిరి, రమేష్, ఈర్ల శివ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధి భారతానికి చమురు నిల్వల సెగ

అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా వేగంగా ఎదుగుతున్న భారతదేశానికి ఇప్పుడు చమురు నిల్వల సమస్య ఒక కొత్త సవాలుగా మారుతోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 2029 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను నిలబెట్టాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్న ఈ సమయంలో అంతర్జాతీయ పరిస్థితులు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు భారతదేశానికి చమురు సరఫరాపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశానికి వచ్చే చమురు దిగుమతుల్లో సుమారు సగం వరకు హార్ముజ్ జలసంధి ద్వారానే రావడం వల్ల అక్కడ ఏ చిన్న అంతరాయం జరిగినా దేశంలో చమురు సరఫరాలో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఇటీవల దేశంలోని కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కొరత వస్తుందనే ప్రచారం ప్రజల్లో ఆందోళన కలిగించింది. వాస్తవానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో ఆయిల్ సరఫరా సంస్థలు ముందస్తు చెల్లింపులు చేసిన డీలర్లకే సరఫరా చేయాలని నిర్ణయం తీసుకోవడంతో కొన్ని పెట్రోల్ బంకులు ముందస్తు నిల్వలు ఉంచుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో మళ్లీ లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయనే అపోహలు వ్యాపించడంతో ప్రజలు అవసరానికి మించిన ఇంధనాన్ని తీసుకోవడం ప్రారంభించారు. ఫలితంగా సాధారణంగా వారం రోజుల పాటు




సరిపడే నిల్వలు ఒక్క రోజులోనే ఖాళీ కావడం, కొన్ని పెట్రోల్ బంకులు పాక్షికంగా మూతపడే పరిస్థితులు కనిపించాయి. అయితే దేశంలోని ప్రధాన ఆయిల్ సంస్థలు దేశానికి సరిపడా చమురు నిల్వలు ఉన్నాయని స్పష్టం చేస్తున్నప్పటికీ అసత్య ప్రచారం ప్రజల్లో గందరగోళం సృష్టిస్తోంది. ఇక ఎల్పీజీ గ్యాస్ విషయంలో కూడా ఇలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. ముందస్తు బుకింగ్‌లు పెరగడం, అంతర్జాతీయంగా గ్యాస్ దిగుమతుల్లో అంతరాయం ఏర్పడటం వల్ల సిలిండర్ల సరఫరాలో ఆలస్యం జరుగుతోంది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం బుకింగ్ కాలవ్యవధిని 25 రోజుల నుండి 45 రోజులకు పెంచింది. ఇది సరఫరా వ్యవస్థను సమతుల్యం చేయడానికి తీసుకున్న చర్యగా భావించవచ్చు. ఏది ఏమైనా వేగంగా అభివృద్ధి దిశగా దూసుకెళ్తున్న భారతదేశానికి ఇలాంటి చమురు సంక్షోభ పరిస్థితులు ఒక హెచ్చరికగా భావించాలి. దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే ఇలాంటి సమస్యల విషయంలో రాజకీయ విమర్శలు పక్కనపెట్టి అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. దేశ ప్రయోజనాలను ముందుంచుకుని సరైన విధాన నిర్ణయాలు తీసుకుంటేనే ఇలాంటి సంక్షోభాలను ఎదుర్కొని భారతదేశాన్ని స్థిరమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టగలం.

### వ్యాసకర్త

గోరుపాటి శంకర్
అసోసియేట్ ఎడిటర్ - నీలగిరి ఎక్స్ ప్రెస్



# వైభవంగా రాములోరి కల్యాణం





**ఆమనగల్లు, మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన పల్లకీలో స్వామి దంపతులను గర్భగుడి నుంచి ఆలయ ప్రాంగణం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. మహిళల మంగళ హారతులు, సన్నాయి వాయిద్యాలు, పురోహితులు రామకృష్ణ వేదమంత్రాల మధ్య ఈ ఊరేగింపు ముందుకు కదిలింది. ప్రత్యేక పూజల అనంతరం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి, మున్సిపల్ చైర్మన్ అనురాధ



పత్య నాయక్, సీఐ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పాపిశెట్టి శ్వేత రాము, మొక్తల వెంకటయ్య, పుల్లారెడ్డి అనూష శ్రీశైలం దంపతులచే జీలకర్ర, బెల్లం కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనావళి తిలకిస్తుండగా పురోహితుల మంత్రోచ్చరణలు, సన్నాయి వాయిద్యాల మధ్య అమ్మవారి మంగళ సూత్రధారణ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. కల్యాణం అనంతరం స్వామి దంపతులను మళ్లీ పల్లకీలో గర్భగుడి వద్దకు తీసుకెళ్లి పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయ ప్రాంతాల్లో తరలిరాగా జనసంద్రమైంది. రకరకాల పూలు, వివిధ ఆభరణాల అలంకరణలో స్వామి దంపతులు ధగధగ మెరిసిపోతూ భక్తకోటికి దర్శనమిచ్చారు. వేడుకల్లో మరియు ఎర్రవోలు మహేష్, నాగిళ్ళ జగన్, మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, మెడిశెట్టి శ్రీధర్, రామ్మోహన్, పాతకోట శ్రీశైలం, ఆనంద్, టిల్లు శివ తదితరులు ఉన్నారు.

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**వరంగల్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం దేశాయిపల్లి శంబయ్యాపల్లి గ్రామపంచాయతీలోని శంబయ్యపల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా అశేష భక్తుల జయ జయ ద్వానాల మధ్య సంప్రదాయబద్ధంగా జరిగాయి. శ్రీరామనవమి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించిన ప్రజలు




ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నిర్వహించిన వేదమంత్రోత్సరానల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.

శ్రీరామచంద్రుడు సీతమ్మ తల్లిని మనవాడిన ఘట్టాన్ని తిలకించి భక్తులు పులకించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న శంబయపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేకమైన పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల దివ్య ఆశీర్వాదాలు పొందారు. అనంతరం వారు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

-కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం



**వరంగల్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జగదభిరాముడు.. లోకాభిరాముడు.. శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది. శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని వరంగల్ నగరం లోని లేబర్ కాలనీ లో కొలువై ఉన్న శ్రీ పంచముఖ నాగవీరేశ్వరాలయం లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలతో పాటు శివనగర్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణ వైభోగాన్ని కలలారా చూసి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఈగ మల్లేశంకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల స్వామి వార్ల ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని ఆయన శ్రీ సీతారాముల స్వామి వార్లను మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శివ శ్రీ భోగేశ్వర శాస్త్రి, వరంగల్ మాజీ మేయర్ కక్కే సారయ్య, బేతి అశోక్, మామిడాల రమేష్, మూడెడ్ల సతీష్, ఆరుగొండ పూర్ణ చందర్,రాజేష్, కృష్ణారావు,శివ బిక్షపతి, భాస్కర్,దేవేందర్, నారాయణ, మల్లారెడ్డి, రాజేందర్, హరినాథ్ ఆలయ కమిటీ సభ్యులు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ



ఎలిగేడు మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు బ్రహ్మశ్రీ పారువెల్ల నాగరాజు శర్మ ఆలయ ప్రధాన అర్చకులు గరిమెళ్ళ వెంకటేశ్వర్లు మురళి,





పుస్తె మట్టెలు, పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్



దూళికట్ట శివాలయంలో



రాములపల్లి లో ఆశేష భక్తుల మధ్యన సీతారాముల కళ్యాణం

**ఎలిగేడు, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని రాములపల్లి (ర్యాకల్దేవుపల్లి) నాగలింగేశ్వరాలయం, ధూళికట్ట శివాలయం, సుల్తానాపూర్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, ఎలిగేడు శ్రీ కోదండరామాలయం, లాలపల్లె మల్లికార్జునస్వామి ఆలయాల్లో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య, అశేష భక్తజనసందోహం సాక్షిగా సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. అనంతరం ఉచిత అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ మహోత్సవాల్లో సర్పంచులు కప్పల ప్రవీణ్, సిద్ధి తిరుపతి యాదవ్, మద్దెల రమాదేవి సంపత్, ధూళికట్ట సర్పంచ్ మారం కొమురయ్య, వేదపండితులు బ్రహ్మశ్రీ పారువెల్ల నాగరాజు శర్మ, ఎలిగేడు కోదండరామాలయం ప్రధానార్చకులు గరిమెళ్ళ వెంకటేశ్వర్లు, మురళి, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న చిన్నారులు.సీతా హనుమాన్ వేషధారణ

## ప్రపంచ రంగస్థలం దినోత్సవం సందర్భంగా సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ టి.చంద్రయ్య గౌడ్



**మిడ్జిల్, ,మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిడ్జిల్ మండలంలోని వాడియాల గ్రామానికి చెందినరంగస్థలం నటలో ఆనెగళ్ళ బిక్షపతి రంగస్థలం మీద వివిధ పాత్రలు పోషించారు అలాగే గుత్తి రమేష్ వివిధ పాత్రలు పోషించారు అదేవిధంగా మాదారం నరసింహ నటుడు మరియు నాటక రంగంలో అధ్యాపకునిగా కొనసాగుతున్నారు వీరికి వాడియాల గ్రామ సర్పంచ్ తీర్మాందాస్ చంద్రయ్య గౌడ్ ఉప సర్పంచ్ నాగరాజు మాజీ సర్పంచులు మరియు గ్రామ పెద్దలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తొర్రూరులో వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం...

**రంగారెడ్డి జిల్లా, మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఇబ్రహింపట్నం నియోజకవర్గం పరిధిలో రామాలయంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా తొర్రూరు మరియు గండి చెరువు గ్రామాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని ఈ సందర్భంగా శ్రీసీతారాములకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమర్పించారు. స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ తో కలిసి మాట్లాడి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని మూడు గ్రామాలకు ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు అందించాలని కోరగా అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ కి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు..మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, సౌభ్రాతృత్వాన్ని తీసుకువస్తాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఆర్‌డబి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి” నియోజకవర్గం నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు










## ఆల్ ఇండియా యువజన సంఘం జిల్లా మహాసభల గోల్డెన్ జూబ్లీ కరపత్రాల విడుదల



**ఉప్పునుంతల, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఉప్పునుంతల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా మహాసభల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ కరపత్రాలను ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పాత్కుల కుర్మయ్య, మండలాధ్యక్షుడు బొల్లె లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు జక్క బాలకిష్టయ్య, సిద్ధార్థ జర్నల్ సెక్రటరీ, గంధం స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు రామచంద్రయ్య, మాజీ అధ్యక్షులు బి మహేష్, బొల్లె బాలయ్య, పాత్కాల్ నిరంజన్, ఎం రేనయ్యతో పాటు అనేక మంది సభ్యులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో యువజన సంఘ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## వర్ధన్నపేటలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

-లోక కళ్యాణం కోసం దివ్య క్రతువు కార్యక్రమంలో పాల్గొన్న ఈగ మల్లేశం



**వర్ధన్నపేట, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : వర్ధన్నపేట పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి పారవశంతో పాల్గొన్నారు. పట్టణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడింది. ఈ వేడుకల్లో కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఈగ మల్లేశం కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కక్కే సారయ్య, కరిమిల్ల సంపత్ రావు, కొండేటి సత్యం, యుగంధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ విప్ విజయరమణారావు ప్రత్యేక పూజలు



సుల్తానాపూర్ సీతారామ ఆలయంలో ప్రభుత్వ విప్ విజయ రమణారావు

**ఎలిగేడు, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు. కళ్యాణాన్ని తిలకించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ అర్చకులు, గ్రామస్థులు పూర్ణకుంభంతో ప్రభుత్వ విప్ విజయరమణారావుకు ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట మాజీ సర్పంచులు అర్షనపల్లి వెంకటేశ్వరరావు, కొండ తిరుపతిగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసియా కప్ ఆర్చరీలో చికిత గోల్డ్, సిల్వర్ మెడల్స్



**ఎలిగేడు, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన ఆర్చరీ క్రీడాకారిణి, వరల్డ్ చాంపియన్ తానిపర్తి చికిత మరోసారి తన ప్రతిభను చాటింది. బ్యాంకాక్‌లో జరుగుతున్న ఆసియా కప్ వరల్డ్ ర్యాంకింగ్ టోర్నమెంట్ స్టేజ్--1లో శుక్రవారం జరిగిన ఫైనల్లో మిక్స్ టీమ్ విభాగంలో గోల్డ్ మెడల్, ఉమెన్స్ టీమ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించింది. ఈ విజయాలతో భారతదేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, పెద్దపల్లి జిల్లాకు, ఎలిగేడు మండలానికి, సుల్తానాపూర్ గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన చికితపై తల్లిదండ్రులు, గ్రామస్థులు గర్వం వ్యక్తం చేశారు.

## కరిగిపోతున్న టోమహాక్ క్షిపణులు



**మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఇప్పటికే 850 టోమహాక్ క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించడంపై అమెరికా రక్షణ శాఖ ప్రధాన కార్యాలయం పెంటగాన్ ఆందోళన వ్యక్తం చేసింది. వాషింగ్టన్ పోస్ట్ తాజా నివేదిక ప్రకారం నాలుగు వారాల్లోనే అమెరికా సైన్యం ఈ మిసైళ్లను యుద్ధంలో బాగా వాడింది. దీంతో భవిష్యత్తు అవసరాలకు కొరత ఏర్పడుతుందని అది ఆందోళన చెందుతున్నట్టు తెలిపింది. ఈ నేపథ్యంలో వాటి సరఫరా, అందుబాటుకు ఆటంకం కలగకుండా ఏం చేయాలనే విషయమై పెంటగాన్ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారని వెల్లడించింది. నౌకలు, జలాంతర్గాముల నుంచి ప్రయోగించే టోమహాక్ క్షిపణులు అమెరికా సైన్యం ఆపరేషన్లలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటి ఉత్పతి ఏటా పరిమితంగా కొన్ని వందల యూనిట్లు మాత్రమే ఉండటంతో పెంటగాన్ ఆందోళన చెందుతున్నది. వెయ్యి మైళ్లకు పైగా దూరంలో ఉన్న లక్ష్యాలను సమర్థంగా ఛేదిస్తాయని పేరున్న టోమహాక్‌లు పైలట్లను కట్టుదిట్టమైన రక్షణ ఉన్న గగనతలంలోకి వెళ్లకుండానే దాడి చేయడానికి వీలు కల్పిస్తాయి.

## త్రీడీ సైకత శిల్పి ఉమా రమాదేవికి ఘన సన్మానం



**హుస్నాబాద్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగిత్యాలలో కలియుగ వెంకటేశ్వర స్వామి త్రీడీ సైకత శిల్పాన్ని నిర్మించి ప్రసిద్ధి చెందిన శిల్పి ఉమా రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమా రమాదేవిని హుస్నాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఆమె కళాప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని గొప్ప శిల్పాలు రూపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, మేకల వికాస్ యాదవ్, యాస శ్రీనివాస్, కందుకూరి సతీష్, చిదురాల అశ్విని, హుస్నాబాద్ పద్మశాలి సేవా సమితి నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0లో భాగంగా భారీ సైబర్ క్రైమ్ గుట్టురట్టు

**కరీంనగర్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సైబర్ నేరగాళ్లకు వేదికగా మారిన మ్యూల్ బ్యాంక్ ఖాతాల నెట్‌వర్క్‌పై కరీంనగర్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0లో భాగంగా 24 మందిని గుర్తించి, 13 మందిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా ద్వారా సుమారు ?138 కోట్ల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. రత్నాకర్ బ్యాంక్ మరియు వర్చువల్ ఖాతాల ద్వారా జరిగిన మోసాలపై భారత న్యాయ సంహిత సెక్షన్ 112, 318(4)తో పాటు ఐటీ యాక్ట్ సెక్షన్ 66–డి కింద కేసులు నమోదు చేశారు. అరెస్ట్ అయిన వారిలో బ్యాంకు అధికారులు, ఖాతాదారులు, మధ్యవర్తులు ఉన్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వర్చువల్ ఖాతాల ద్వారా రూ.12.25 కోట్లు, ఆర్బిఎల్ బ్యాంక్ మ్యూల్ ఖాతాల ద్వారా ?125.80 కోట్లు లావాదేవీలు జరిగినట్లు తేలింది. పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, కొద్దిపాటి కమిషన్ ఆశతో బ్యాంక్ ఖాతాలు, ఏటీఎం కార్డులు, లాగిన్ వివరాలు ఇతరులకు ఇవ్వవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**కరీంనగర్ రూరల్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్పందన అనాథాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్.సి యువశక్తి సభ్యులు ఆహార పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు వెల్పుల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆర్.సి యువశక్తి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లయన్ మిడిదొడ్డి కపిల్ మాధవ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్, ప్రభు, చంద్రం, దిలీప్, అమర్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంతో ఘనంగా శ్రీరామనవమి మహోత్సవాలు

**కరీంనగర్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. టవర్ సర్కిల్ గంజ్ ప్రాంతంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా శ్రీరామ జయరామ జయ జయ రామ నామస్మరణతో మార్మోగింది. ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మానికి ప్రతిరూపమని, ప్రతి ఒక్కరూ ఆయన గుణగణాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. శాతవాహన యూనివర్సిటీ పక్కన గల శ్రీరామ్ నగర్ కాలనీలోని అభయాంజనేయ సహిత సీతా లక్ష్మణ సమేత రామచంద్ర స్వామి దేవాలయంలో కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. 300 మంది విద్యార్థులు, 1500 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం కవి, గాయకుడు నంది శ్రీనివాస్ రచించిన శ్రీరామ సుప్రభాతమ్ ఆవిష్కరణ జరిగింది. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. రామయ్య పెళ్లి వేడుకలకు 25 వేల మందికి పైగా భక్తులు తరలి వచ్చారు. భక్తులకు చల్లని నీళ్లు, మజ్జిగ, కూలర్లు ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి



బండి సంజయ్–అపర్ణ దంపతులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణల మధ్య యగ్నోపవీతం నుంచి తాళిబొట్టు వరకు సీతారాముల కళ్యాణం అట్టహాసంగా జరిగింది. నగరంలోని పలు ఆలయాల్లో కూడా కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరిగాయి. భగత్నగర్ హెలిప్యాడ్ గ్రౌండ్‌లోని ప్రసన్నాంజనేయ ఆలయం, హరి హర క్షేత్రం అయ్యప్ప ఆలయం, అంజనాద్రి ప్రసన్నాంజనేయ ఆలయం, కపిశ్వర ఆలయం, రామ్ నగర్ అభయాంజనేయ ఆలయం, లక్ష్మీనగర్ హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్–అపర్ణ రావు దంపతులు పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇల్లందకుంటలో సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, సిపి గౌస్ ఆలం, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట రైస్, కాటన్ మిల్లర్లు ప్రతి సంవత్సరం అన్నదానం నిర్వహించడం పట్ల మంత్రి అభినందించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ మహోత్సవాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దాతలు, స్వచ్ఛంద సేవకులు, వేలాదిగా భక్తులు పాల్గొని సీతారాముల ఆశీస్సులు పొందారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**కరీంనగర్/ హుస్నాబాద్, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు భక్తి పారవశ్యంతో అంగరంగ వైభవంగా జరిగాయి. మానకొండూర్ నియోజకవర్గంలోని అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పట్టాభిరామ, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేదపండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, హర్షవర్ధన్ స్వామి వేదమంత్రోచ్చారణల మధ్య కళ్యాణం జరిపారు. ఈ సందర్భంగా ధర్మరక్షణలో శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడని, హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థప్రసాదం, అన్నప్రసాదం వితరణ చేసింది. కరీంనగర్ నగరంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కూడా కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. బ్రహ్మశ్రీ ఫణిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాచం రాజేశ్వర్, కోశాధికారి బొల్లం శ్రీనివాస్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




వాసవి వనిత ఏంజిల్స్ క్లబ్ సభ్యులు పట్టు వస్త్రాలు, పూలమాలలు, తలంబ్రాలు సమర్పించారు. శ్రీరామ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అభయాంజనేయ ఆలయ ప్రాంగణంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఉపశమనం కలిగేలా ఈ కార్యక్రమం నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలోని మార్కండేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ మహోత్సవాల్లో ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు, వేలాదిగా భక్తులు పాల్గొని సీతారాముల ఆశీస్సులు పొందారు.

# శ్రీరాముని ఆదర్శాలను అనుసరిస్తూ ముందుకు సాగాలి

రాజన్న సిరిసిల్ల/మంచిర్యాల/మంథని, మార్చి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పలు ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామంలోని శ్రీ బుగ్గ రామన్న ఆలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలతో సాన్నిహిత్యంగా మెలిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి సత్యం, ధర్మం, న్యాయం, నీతి పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ శ్రీరాముని ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం పాలచెట్టు ప్రాంతంలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్,



మున్సిపల్ కమిషనర్ రాజలింగు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీరాముడు నీతి, నిజాయితీ ఆచరించి ఆదర్శనీయంగా నిలిచారని, ఆయన ఆశయాలను అందరం అనుసరించాలని పిలుపునిచ్చారు. చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం సిసి రహదారులు, మురుగు కాలువలు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంథని మండలం రచ్చపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలోని శ్రీ కోదండరామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వేదపండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్–శైలజ దంపతులు హాజరై కళ్యాణాన్ని తిలకించారు. నిర్వాహకులు, అభిమానులు వారికి ఘనస్వాగతం పలికారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ మహోత్సవాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల ఆశీస్సులు పొందారు.

# బిజినెస్

## కరిగిపోతున్న విదేశీ మారక నిల్వలు

**-వారంలోనే 11 బిలియన్ డాలర్లు ఆవిరి**
**-- రూపాయిపై ఒత్తిడి**



ముంబయి : దేశ ఆర్థిక వ్యవస్థకు, అంతర్జాతీయ వాణిజ్య చెల్లింపులకు అత్యంత కీలకమైన విదేశీ మారక నిల్వలు అమాంతం కరిగిపోతున్నాయి. ఆర్‌బిఐ గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి 20తో ముగిసిన వారం రోజుల్లోనే ఏకంగా 11.413 బిలియన్ డాలర్ల (రూ.1 లక్ష కోట్ల పైగా) నిల్వలు కరిగిపోయి 698.346 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం వారంలోనూ 7.052 బిలియన్లు హరించుకుపోయి 709.759 బిలియన్లు గా నమోదయ్యాయి. ఫిబ్రవరి 27 నాటికి 728.498 బిలియన్ డాలర్లతో ఆల్‌టైం గరిష్టానికి చేరిన నిల్వలు పశ్చిమాసియాలోని యుద్ధంతో అమాంతం పడిపో తున్నాయి. రెండు వారాల వ్యవధిలోనే దాదాపు 18 బిలియన్ డాలర్లకు పైగా నిల్వలు తగ్గిపోవడంతో దేశ దిగుమతి సామర్థ్యంపై, అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపనుంది. ఊహించని రీతిలో వరుసగా పతనం కావడం ఆర్థిక నిపుణుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.మారకం నిల్వల్లో ప్రధానమైన ఫారిన్ కరెన్సీ ఆస్తులు మార్చి 20తో ముగిసిన వారంలో 2.127 బిలియన్ డాలర్లు క్షీణించి 557.695 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. బంగారం నిల్వలు 13,495 బిలియన్ డాలర్లు తగ్గి 117.186 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వద్ద ఉన్న స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 65 మిలియన్ డాలర్లు తగ్గి 18.632 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఐఎంఎఫ్ వద్ద భారత రిజర్వ్ స్థాయిలు మాత్రం 19 మిలియన్ డాలర్లు పెరిగి 4.833 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ భారీ పతనానికి బంగారు నిల్వల విలువలో వచ్చిన 13.495 బిలియన్ డాలర్ల భారీ కోత కారణమని గణాంకాలు చెబుతున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో చమురు ధరలు మండిపోతుంటే, మన వద్ద ఉన్న నిల్వలు వేగంగా తగ్గిపోవడం రూపాయి విలువను మరింత పాతాళానికి నెట్టే ప్రమాదం ఉంది. ఇప్పటికే డాలర్‌తో రూపాయి 95 చేరువలో ఆల్‌టైమ్ కనిష్టానికి పడిపోగా.. రూపాయిని కాపాడుకోవడా నికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న అస్త్రాలు తగ్గిపోతున్నాయి. విదేశీ మారకం నిల్వల క్షీణత పరిస్థితి కొనసాగితే దిగుమతుల వ్యయం పెరిగి, దేశంలో నిత్యావసరాల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరే అవకాశం ఉంది.

## పెరిగిన బంగారం ధర.. తగ్గిన వెండి ధర.. ఎంతంటే!



ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కాకపోయినా, అంతర్జాతీయ పరిణామాల వల్ల బంగారం ధరలు భారతదేశంలో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. మార్చి 27, 2026 నాటికి దేశవ్యాప్తంగా పసిడి ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ.. సాధారణ స్థాయి కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో అందునా చెన్నై వంటి నగరాల్లో బంగారం ధరలు దేశంలోనే గరిష్ట స్థాయిలో నమోదవుతున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరగడం , రూపాయి విలువ పడిపోవడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. మార్చి 27 శుక్రవారం 24 క్యారెట్ల పది గ్రాముల బంగారంపై రూ.?160 లు పెరిగి రూ. 1,44,710 కు చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.150 పెరిగి, రూ.1,32,650 పలుకుతోంది. కేజీ వెండిపై రూ.15,000లు తగ్గి రూ.2,45,000 పలుకుతోంది. దేశంలోని వివిధ నగరాల్లో శుక్రవారం బంగారం, వెండిధరలను పరిశీలిస్తే.. దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,860 వద్ద ట్రేడవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర రూ.1,32,800 పలుకుతోంది. ముంబై, కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం రూ.1,44,710 ఉంటే, 22 క్యారెట్ల బంగారం రూ.1,32,650 పలుకుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,510 ఉంటే, 22 క్యారెట్ల బంగారం ధర రూ. రూ.1,34,300 గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,44,710 ఉంటే, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,32,650 లు పలుకుతోంది. వెండి ధర కిలోకి రూ.2,60,000 గా కొనసాగుతోంది. ఈ ధరలు పెరగవచ్చు, తగ్గవచ్చు.. బంగారం కొనడానికి వెళ్లేముందు ధరలు మరోసారి చెక్‌చేసుకొని వెళ్తే మంచిది.

## ప్రతి నెలా 10,000 ఉద్యోగాలకు ముప్పు!



ఒక వైపు పశ్చిమాసియా యుద్ధంతో తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్న అమెరికాకు మరో ముప్పు పొంచి ఉంది. యుద్ధం కారణంగా చమురు ధరలకు రెక్కలొస్తున్న క్రమంలో ఆ ప్రభావం అమెరికా జాబ్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. చమురు ధరల నిరంతర పెరుగుదల నియామకాలను మందగింప చేస్తుందని, ఈ ఏడాది నెలకు 10 వేల వరకు ఉద్యోగాల నష్టానికి దారి తీస్తుందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్ గోల్డ్‌మన్ శాక్స్ హెచ్చరించింది. మొదటగా దీని ప్రభావం ఫ్యూయల్ పంపులపై పడుతుందని పేర్కొన్నది.చమురు ధరల పెంపుతో సంస్థల నిర్వహణా వ్యయం, లాజిస్టిక్స్ భారం పెరుగుతుందని, అదే సమయంలో పెరుగుతున్న ఖర్చులను నిర్వహించుకోవడానికి వినియోగదారులు ఖర్చులను తగ్గించుకుంటారని, ఈ ద్వంద్వ ఒత్తిడి మొత్తం ఆర్థిక వేగాన్ని తగ్గిస్తుందని, చివరకు ఇది నియామకాల విధానంపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నది. ముఖ్యంగా విశ్రాంతి, ఆతిథ్య రంగాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. తర్వాత స్థానాల్లో రిటైల్, ఉత్పత్తి రంగాలకు, విద్య, ఆరోగ్య రంగాలకు పాక్షికంగా ఉంటుందని అంచనా వేసింది.

## టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ..


# స్పోర్ట్స్

**-ఇక పరుగుల వరద పారడం ఖాయమా?**




క్రికెట్ ప్రపంచంలో తారాజువ్వ మాదిరిగా వచ్చిన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం భారత క్రికెట్‌లో హాట్ టాపిక్‌గా మారాడు. కేవలం 14 ఏళ్ల 23 రోజుల వయసులోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించాడు. తన తొలి మ్యాచ్‌లోనే శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతిని సిక్సర్‌గా మలచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అంతటితో ఆగకుండా, కేవలం మూడో మ్యాచ్‌లోనే గుజరాత్ టైటాన్స్ పై 35 బంతుల్లో సెంచరీ సాధించి, యూసుఫ్ పఠాన్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డును బద్దలు కొట్టాడు.ఐపీఎల్‌కే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ వైభవ్ తన సత్తా చాటాడు. ఇటీవల జరిగిన అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లాండ్‌పై కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు (15 సిక్సర్లు, 15 ఫోర్లు) చేసి భారత్‌కు టైటిల్ అందించాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా పర్యటనల్లోనూ అతని ప్రదర్శన నిలకడగా ఉండటం విశేషం.అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనల ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు కనీస వయసు 15 సంవత్సరాలు. మార్చి 27, 2026 నాటికి వైభవ్ 15వ ఏట అడుగుపెట్టడంతో, అధికారికంగా టీమిండియా సీనియర్ జట్టుకు ఎంపికయ్యే అర్హత సాధించాడు. గతంలో పాకిస్థాన్‌కు చెందిన హసన్ రజా అతి చిన్న వయసులో టెస్ట్ క్రికెట్ ఆడిన రికార్డు ఉంది. ఇప్పుడు వైభవ్ కూడా అదే దారిలో ముందుకు సాగుతున్నాడు. త్వరలోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలతో కలిసి ఆడే అవకాశం ఈ యువ సంచలనానికి దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బిజీగా ఉన్న అతడు, మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగే మ్యాచ్‌లో మళ్లీ బరిలోకి దిగనున్నాడు.ఇక భవిష్యత్తుపై చూస్తే, 2027 వన్డే ప్రపంచకప్ కోసం టీమిండియా సెలెక్టర్లు వైభవ్‌ను కూడా పరిశీలించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అతని ప్రస్తుత ఫామ్, ఆత్మవిశ్వాసం చూస్తుంటే, బీసీసీఐకి ఇది తీపి తలనొప్పిగా మారే అవకాశముంది. మొత్తానికి, చిన్న వయసులోనే భారీ రికార్డులు సృష్టిస్తూ ముందుకు దూసుకెళ్తున్న వైభవ్ సూర్యవంశీ భారత క్రికెట్‌కు మరో సూపర్ స్టార్‌గా మారడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


## బళ్లారిలో భారత కబడ్డీ క్యాంప్



బళ్లారి(కర్ణాటక)
ప్రతిష్ఠాత్మక ఆసియా గేమ్స్‌లో పతకాలే లక్ష్యంగా భారత పురుషుల, మహిళల కబడ్డీ జట్లు పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నాయి. జపాన్ వేదికగా ఈ ఏడాది ఆఖర్లో జరుగనున్న ఆసియా గేమ్స్‌ను దృష్టిలో పెట్టుకుని భారత కబడ్డీ జట్టు బళ్లారిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంప్‌లో శిక్షణ పొందుతున్నాయి. ఈనెల 27 నుంచి మొదలై ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే ఈ శిక్షణాశిబిరంలో స్టార్ కబడ్డీ ప్లేయర్లు నవీన్‌కుమార్, పవన్ సెహ్రావత్, అర్జున్ దేశ్వాల్, సోనాలీ విష్ణు షింగటే ట్రైనింగ్ తీసుకుంటున్నారు. హై ఫెర్ఫార్మెన్స్ స్ట్రెంథ్ అండ్ కండీషనింగ్ క్యాంప్‌లో ప్లేయర్ల ఫిట్‌నెస్‌తో పాటు మెళకువలపై దృష్టి సారించనున్నారు.

## ఆర్సీబీకి కోలుకోలేని దెబ్బ..

**తొలి మ్యాచ్‌కే స్టార్ బౌలర్ దూరం**




ఐపీఎల్ 2026 అసలైన మజా రేపటి నుంచే (మార్చి 28) మొదలవ్వనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, తమ మొదటి పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ తో తలపడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే, కింగ్ కోహ్లీ సేన గెలుపుతో బోణీ కొట్టాలని చూస్తుంటే, మ్యాచ్‌కు ముందే ఆర్సీబీకి ఒక గట్టి షాక్ తగిలింది. ఆ జట్టు ప్రధాన బౌలర్ ఈ కీలకమైన ఓపెనింగ్ మ్యాచ్‌కు దూరం కావడం అభిమానులను కలవరపెడుతోంది.ఐపీఎల్ 2026 ప్రారంభానికి కొన్ని గంటల ముందే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు చేదు వార్త అందింది. ఆ జట్టు ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ ఫిట్‌నెస్ కారణాలతో తొలి మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. నిజానికి హేజిల్‌వుడ్ గురువారమే బెంగళూరు చేరుకున్నప్పటికీ, అతను ఇంకా పూర్తిగా కోలుకోలేదని సమాచారం. ఆర్సీబీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ ఈ విషయాన్ని ధృవీకరిస్తూ.. "జోష్ ప్రస్తుతం బరిలోకి దిగడానికి సిద్ధంగా లేడు, మేము అతని ఫిట్‌నెస్‌ను నిశితంగా గమనిస్తున్నాము" అని పేర్కొన్నారు.గత కొంతకాలంగా హేజిల్‌వుడ్ అకిలెస్ హీల్ (మడమ గాయం), హాంస్ట్రింగ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ గాయాల కారణంగానే అతను ప్రసిద్ధ యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 వరల్డ్ కప్ 2026లో కూడా ఆస్ట్రేలియా జట్టులో చోటు కోల్పోయాడు. నవంబర్ 2025 నుంచి అతను మైదానానికి దూరంగానే ఉన్నాడు. చాలా కాలం తర్వాత ఐపీఎల్‌తో రీఎంట్రీ చేస్తాడని ఆశించిన అభిమానులకు, అతని గైర్హాజరీ తీవ్ర నిరాశను మిగిల్చింది. హేజిల్‌వుడ్ స్థానంలో జట్టులో ఎవరిని తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆర్సీబీ గతేడాది ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడటంలో జోష్ హేజిల్‌వుడ్ పాత్ర మరువలేనిది. గత సీజన్‌లో అతను 12 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 22 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా 8.77 ఎకానమీతో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. ఇప్పుడు అతను లేకపోవడంతో ఆర్సీబీ బౌలింగ్ విభాగం కాస్త బలహీనంగా కనిపిస్తోంది. మహమ్మద్ సిరాజ్, యశ్ దయాల్ వంటి ఇతర పేసర్లు ఇప్పుడు అదనపు బాధ్యతను మోయాల్సి ఉంటుంది.